# హుజురాబాద్‌లో.. ఉత్కంఠను రేపిన ఎమ్మెల్సీ ఎన్నిక



## 69.7 శాతం పోలింగ్ నమోదు

## గ్రాడ్యుయేట్లు ఎటువైపు?

## డబ్బుల పంపిణీలో కాంగ్రెస్ విఫలం

## డబ్బులు పంచని అభ్యర్థులు

(కోరెం సుధాకర్ రెడ్డి జనతా న్యూస్ హుజురాబాద్)

కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక ఉత్కంఠను రేపింది. హుజురాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ల వద్ద ఉదయం నుండే గ్రాడ్యుయేట్ లో పెద్ద ఎత్తున బారులు తీరారు. తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల బయట ఆయా అభ్యర్థుల తాలూకు కార్యకర్తల ప్రచారం కనిపించింది. పోలింగ్ బూత్లలోకి వచ్చే ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నం చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఇతర ప్రాంతాలలో ఉన్న వారు కూడా వచ్చారు.

**ఓటరు తీర్పు బ్యాలెట్ బాక్సులో భద్రం**

పట్టభద్రుల తీర్పు బ్యాలెట్ బాక్సుల్లోకి చేరింది. హుజురాబాద్ నియోజకవర్గం లో 4795 మంది పట్టభద్రులు ఉండగా 3312 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తం 69.7% పోలింగ్ జరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు. మొత్తం 278 మంది ఉపాధ్యాయులు ఉండగా 263 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 96.6 శాతం మంది ఉపాధ్యాయులు ఓటు వేశారు.

**ఓటర్లు ఎటువైపు?**

హుజురాబాద్ నియోజకవర్గం పట్టభద్రులైన ఓటర్లు ఎవరు వైపు నిలిచారు అనేది ఉత్కంఠను రేపుతోంది. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీ అయిన బి ఆర్ ఎస్ అభ్యర్థిని నిలపలేదు. కానీ ఆ పార్టీకి చెందిన సర్దార్ రవీందర్ సింగ్ పోటీ చేశారు. అయితే బి ఆర్ ఎస్ సానుభూతిపరుల ఓట్లు ఎటువైపు టర్న్ అయ్యాయి అన్నది లక్ష డాలర్ల ప్రశ్నగా ఉంది. కాంగ్రెస్ నుండి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బిజెపి నుండి అంజిరెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ నుండి ప్రసన్న హరి పేర్లు బాగా వినిపించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి రూ. వెయ్యి నుండి 1500 ఓటర్లకు పంచినట్టుగా ప్రచారం జరిగింది. కానీ చాలామంది తమకు డబ్బులు రాలేదని పోలింగ్ కేంద్రాల వద్ద వాపోవడం కనిపించింది. కాంగ్రెస్ కు సంబంధించిన 50 ఓటర్ల ఇన్చార్జిలే డబ్బులు నొక్కేసినట్టు ప్రచారం జరిగింది. ఈ వ్యవహారాన్ని నాయకులు పగడ్బందీగా అమలు చేయలేకపోవడంతో ఆ పార్టీకి నష్టం జరిగినట్టుగా పలువురు భావిస్తున్నారు. కాగా బిజెపి అభ్యర్థి తరపున నాయకులు కార్యకర్తలు పోలింగ్ బూత్ల వద్ద పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అయితే బిజెపి వైపు ఓటర్లు మొగ్గు చూపినట్టుగా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కౌంటింగ్ రోజున అభ్యర్థుల జాతకాలు బయటపడనున్నాయి.

### చెల్లని ఓట్లపై ఆందోళన

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 69.7% పోలింగ్ జరిగినప్పటికీ.. ఇందులో ఎన్ని ఓట్లు చెల్లుతాయి? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. చాలామంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున బ్యాలెట్ పేపర్ పెద్దదిగా ఉంది. నిజానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటును ప్రాధాన్యత క్రమంలో ఇవ్వాల్సి ఉంటుంది. అభ్యర్థి పేరు వద్ద టిక్ పెట్టడం కాకుండా నెంబర్లు వేయాలి. టిక్ పెట్టిన బ్యాలెట్లు చెల్లకుండా పోతాయి. నెంబర్ వేసిన బ్యాలెట్లు మాత్రమే చెల్లుతాయి. ఆ నెంబర్లను కూడా ప్రాధాన్యత క్రమంలో పెట్టాల్సి ఉంటుంది. ప్రతిసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్ల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఓటర్లకు పోలింగ్ పద్ధతిపై ఓటింగ్ ఎలా చేయాలి అనే దానిపై అవగాహన లేకపోవడమే దీనికి కారణం. ఇది అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఏది ఏమైనా కౌంటింగ్ రోజు అభ్యర్థుల జాతకాలు బయటపడే అవకాశం ఉంది. బ్యాలెట్ బాక్స్ లను పోలీసు బందోబస్తు మధ్య గురువారం రాత్రి కరీంనగర్కు తరలించారు. మార్చి మూడున కౌంటింగ్ జరగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అయినప్పటికీ రాజకీయ ఆధిపత్యం కోసం ఆయా పార్టీలు ఎన్నికల్లో గట్టిగా పని చేశాయి.

# బెజ్జంకిలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**మండల కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ సరళని పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి.**

**కార్యకర్తల టీం వర్క్ ను అభినందిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.**

**ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ శాతం 75%, టీచర్స్ ఎమ్మెల్సీ 95% నమోదు.**



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండల కేంద్రంలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మరియు టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా గురువారం స్థానిక మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల కేంద్రాన్ని సందర్శించారు. కార్యకర్తలను, మరియు ఆల్ ఫోర్స్ టీం ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ తీరును అడిగి తెలుసుకుని, వారి పనితీరును, టీం వర్క్ ను మెచ్చుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ పోలింగ్ తీరును పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ఆల్ ఫోర్స్ ( ఊట్కూరి ) నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఓటు వేయడానికి వచ్చిన గ్రాడ్యుయేట్లతో ఫోటోలు దిగి వారిలో ఉత్సాహాన్ని నింపారు. గ్రాడ్యుయేట్ ఓటింగ్ శాతం 75%, టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్ శాతం 95% నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్, నరేందర్ రెడ్డి టీం మండల ఇన్చార్జ్ కొంపెల్లి రవీందర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి జనగం శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్రావుల శంకర్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు గుడెల్లి శ్రీకాంత్ ,ఏఎంసి డైరెక్టర్లు పుల్ల పోచయ్య, పులి సంతోష్, బండిపెల్లి రాజు గౌడ్, మచ్చ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు శానగొండ శ్రావణ్, శరత్ కుమార్, కర్రావుల సందీప్, బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గుండ అమరేందర్ రెడ్డి, తలారుపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు రాజు మహేందర్, కాంగ్రెస్ నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బైర సంతోష్, పర్ష సంతోష్, ఇప్కిల్ల ఐలయ్య, రావుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**చలివేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ ఎన్ వి సుధాకిరణ్.**



జనత న్యూస్ బెజ్జంకి :బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో గురువారం గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నచ్చరాజు వెంకట సుధాకిరణ్ గారు హాజరై చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండల తీవ్రత దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.గ్రామ పరిరక్షణ కమిటీ ని వారు అభినదినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు...

## గెలుపుకు కీలకం కానున్న రెండవ ప్రాధాన్యత ఓటు ?

కరీంనగర్, జనతా న్యూస్: తెలంగాణలో ఓ పట్టభద్రుల స్థానంతో పాటు రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు.. ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి మందకోడిగా సాగిన పోలింగ్ ప్రక్రియలో.. చివరి సమయంలో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీగా క్యూలు కనిపించాయి. అయితే.. నాలుగు గంటలలోపు క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటేసే అవకాశం కల్పించారు. పట్టభద్రులతో పోల్చితే.. టీచర్సే ఎక్కువగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నట్టు తెలుస్తోంది. వరంగల్-నల్గొండ- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి.. 90% పైగా పోలింగ్ శాతం నమోదైనట్టు తెలుస్తోంది. నల్గొండలో 90 శాతం పోలింగ్ నమోదు కాగా.. వరంగల్ జిల్లాలో 80 శాతం పోలింగ్ దాటినట్టు తెలుస్తోంది. ఖమ్మం జిల్లాలోనూ 80 శాతం దాటింది. ఇక.. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికలో..పట్టభద్రుల కు 70.42% శాతం, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కి గానూ 91.90% పోలింగ్ నమోద్కెంది. మెదక్- నిజామాబాద్- కరీంనగర్- ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 15 జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 406 పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు కాగా.. 181 ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా.. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు కలిపి 93 కామన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక.. తెలంగాణలోని ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ మార్చి 3వ తేదీన నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలకు తరలించి గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. మెదక్- నిజామాబాద్- కరీంనగర్- ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో మొత్తంగా 3,55,159 మంది ఓటర్లు ఉండగా.. ఈ స్థానానికి 56 మంది పోటీ చేశారు. అయితే.. ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్యే నెలకొంది. అయితే రెండవ ప్రాదాన్యత ఓటు అభ్యర్థుల గెలుపును నిర్ణయిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఇక మెదక్- కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య, పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ -టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మధ్య పోటీ నెలకొంది.

# కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి





**రైతు కూలి సంఘం నాయకులు భామండ్ల రవీందర్.**

**దళిత మహిళ చావుకు కారణమైన కాంట్రాక్టర్.**

**నాసిరకం ఇటుకలు, సిమెంటు తో నూతన ప్రభుత్వ హాస్పిటల్ భవన నిర్మాణం.**

**ప్రారంభం కాకముందే కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ దావాఖాన నూతన భవనం.**

**పాత దవాఖాన ఇప్పటికీ చెక్కు చెదరకుండా దృఢంగా ఉందన్న గ్రామస్తులు.**



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హాస్పిటల్ భవనం ప్రారంభానికి ముందే శిథిల వ్యవస్థకు చేరుకుందని, దళిత మహిళ మరణానికి కారకుడైన కాంట్రాక్టర్ బోయినిపెల్లి రవీందర్ రావు పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భామండ్ల రవీందర్ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, సుమారు కోటి 50 లక్షల టెండర్ వేసి నాసిరకం సిమెంటు, ఇటుకలు వాడి నూతన ప్రభుత్వ హాస్పటల్ ను నిర్మాణం చేశారని, ఇలా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అవినీతి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పాత ఆస్పటల్ భవనం ఇప్పటికీ 30,40 సంవత్సరాల అయినప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని, నూతన భవనం ప్రారంభించక ముందే శిథిల వ్యవస్థకు చేరుతుందని , అలాగే కాంట్రాక్టర్ రవీందర్రావు గతంలో ఇంద్రానగర్ గ్రామానికి చెందిన ఎలుక భారత తోటపల్లిలో పనిచేస్తున్న సమయంలో పని ముగించుకొని తన స్వగ్రామానికి వెళుతున్న సమయంలో ఈ కాంట్రాక్టర్ తన కారుతో యాక్సిడెంట్ చేసి ఆ దళిత మహిళ చావుకు కారణమైనదని, అప్పుడు మరణించిన మహిళా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని నమ్మబలికి , ఇప్పుడున్న అతడి పలుకుబడితో మహిళకిచ్చే సహాయాన్ని ఇవ్వకుండా దళిత మహిళ కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మరణించిన దళిత మహిళకు 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే నాసిరకం నిర్మాణం చేపట్టి ప్రజల, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశాడని, అతనిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భామండ్ల రవీందర్ డిమాండ్ చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత



కోరుట్ల, జనతా న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహమ్మద్ సుజాయిత్ అలీ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల ఓటు హక్కును యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుజాయిత్ అలీ వినియోగించుకున్నారు. ఆయన వెంట షాహిద్, రషీద్,జిల్లా ధనుంజయ్ తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు

**ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం నియోజకవర్గంలో విస్తృత ప్రచారం.**

**ఓటు హక్కు వినియోగించుకున్న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాదం స్వామి.**





జనత న్యూస్ బెజ్జంకి : ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ న్యాయవాది నిషాని రామచంద్రం తమ పార్టీ బలపరుస్తున్న ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం ఆయన సతీమణి జేరిపోతుల సుమలత తో కలిసి మానకొండూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం తన స్థానిక మండలం బెజ్జంకిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరో పక్క కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి తన సొంత మండలం బెజ్జంకిలో గురువారం ఓటు హక్కును వినియోగించుకుని మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఓటు ను బాధ్యతగా భావించి ఎన్నికల ఓటింగ్ లో పాల్గొనాలని యువతకు సూచించారు.

